పిఠాపురం పాదగయలో 7

అపచారం

- హోమ గుండంలో రశీదు, టిక్కెట్లు పుస్తకాలు
- విచారణకు కమిటీ నియమిస్తూ ఈవో ఆదేశాలు

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు..

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు.. 6
- కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాలులో సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్
- అభ్యర్థితోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి
- నేడు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్న కాకినాడ జిల్లా కలెక్టర్

సత్యదేవుడి గిరిప్రదక్షిణలో మార్పులు

- వేర్వేరుగా స్వామి, అమ్మవార్లు.. సత్యరథం ప్రదక్షిణలు 6
- 15న ఉదయం స్వామి, అమ్మవార్లు.. మధ్యాహ్నం 2.30గంటలకు సత్యరథం


పదవి నాపై మరింత బాధ్యత పెంచింది

మెయిన్‌లో..

- నైతిక విలువల సలహాదారుడి నియామకం ఆనందంగా ఉంది
- నియామక ఉత్తర్వులు అందాక కార్యాచరణ ప్రణాళిక: చాగంటి

డీఎస్సీ ఎప్పుడో!

- డీఎస్సీ నోటిఫికేషన్‌కు జాప్యం..
- నిరాశలో నిరుద్యోగులు
- 4న విడుదలైన టెట్ ఫలితాలు..
- 6న డీఎస్సీ ప్రకటన వస్తుందని ఆశ
- అమల్లోకి ఎమ్మెల్సీ కోడ్..
- సాంకేతిక కారణాలతో ఆలస్యం
- ఉమ్మడి జిల్లాలో 1346 ఖాళీలు
- తప్పని ఎదురుచూపులు



కాకినాడ రూరల్, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీని విస్మరించింది. ఆ ఐదేళ్లూ అభ్యర్థులకు ఎదురుచూపులే మిగిలాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా 16,347కుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు చేసింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌ను నిర్వహించి ఫలితాలు ప్రకటించింది. ఈ ఫలితాలు 4న విడుదల కావడంతో 6న డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని భావించారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు కోచింగ్ తీసుకుంటూ డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కొన్ని సాంకేతిక కారణాలు, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలుతో పాటు అభ్యర్థుల వయస్సు పెంపు తదితర సమస్యలపై స్పష్టమైన నిర్ణయం రావాల్సి ఉన్నందున కొన్ని అనివార్య కారణాలతో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన వాయిదా పడింది. కానీ ఆ సమస్యలన్నింటినీ సరిచేసి కోడ్ ముగిసిన తర్వాత మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువరిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో తమకు మళ్లీ ఎదురుచూపులు తప్పడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఖాళీలివీ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 1346 ఉపాధ్యాయ ఉద్యోగాలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్టు సమాచారం. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఆంగ్లం 94, తెలుగు 78, హిందీ 77, గణితం 60, ఫిజికల్ సైన్స్ 69, బయాలాజికల్ సైన్స్ 99, సోషల్ స్టడీస్ 130, ఫిజికల్ ఎడ్యుకేషన్ 201, ఎస్జీటీలు 365, పీజీటీ, టీజీటీ, ప్రిన్సిపాల్స్ మొత్తం 171 ఖాళీలు అన్నీ కలిపి డీఎస్సీ ద్వారా భర్తీ కానున్నట్టు తెలిసింది.వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.నోటిఫికేషన్‌కు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 90 వేల మంది కిపైగా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

మొక్కుబడిగానే..



పెద్దాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు(ఫైల్)

- 'పొలం పిలుస్తోంది'లో కనిపించని అనుబంధ శాఖల అధికారులు
- తూతూమంత్రంగా అవగాహనా కార్యక్రమాలు
- క్షేత్రస్థాయిలో రైతులకు అందని సూచనలు, సలహాలు

పెద్దాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా సాగుతోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను రాజుగా చూడాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధశాఖల సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సిఉంది. క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా సాగుతోంది. వ్యవసాయశాఖ అధికారులు మినహా మిగిలిన శాఖల అధికారులు అప్పుడప్పుడూ చుట్టచూపుగా వస్తున్నారు. కొన్నిశాఖల అధికారులు కనీసం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మంగళ వారం, బుధవారాల్లో...

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక, పట్టుపరిశ్రమల శాఖ, ఆత్మ, ఎంఐపీ, పాడిపరిశ్రమ, మార్కెటింగ్ శాఖలతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొనాలి. వీటితోపాటు రైతుమిత్ర సంఘాలు, భూసార పరిరక్షణ అధికారులు పాల్గొని వ్యవసాయాభివృద్ధికి అవసరమైన సలహాలు ఇవ్వాలి. ప్రతి మంగళవారం, బుధవారాల్లో రెండు గ్రామాల్లో ఉదయం 8.30 గంటల నుంచి 12 గంటల వరకూ, సాయంత్రం 2గంటలనుంచి 5.30 గంటల వరకూ జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పొలాలను పరిశీలించి అభ్యుదయ రైతులను ప్రోత్సహించాల్సి ఉంది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించాలి. ముఖ్యంగా ఉద్యానవన పంటల సాగులో మెళకువలు నేర్పించాలి. పాడిపరిశ్రమ గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో పశుపోషకులకు అవగాహన కల్పించాలి. భూసార పరీక్షలు నిర్వహించి మట్టినమూనాలను సేకరించడంతోపాటు అందుకు అనుగుణంగా రైతులు వినియోగించాల్సిన ఎరువులపై స్పష్టత ఇవాల్సి ఉంది. దీంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం మార్కెటింగ్ కమిటీల ద్వారా ఉత్పత్తులను విక్రయించడం అందుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. రైతులు పండించిన పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు అవసరమైన గిడ్డంగులను నిర్మించడం వంటి రైతుప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలి.

వ్యవసాయాధికారులే హాజరు

వ్యవసాయ అధికారులు మాత్రమే కార్యక్రమంలో పాల్గొని ముందుకు సాగిస్తున్నారు. దీంతో పొలం పిలస్తోంది చప్పగా సాగుతోంది. కొన్నిచోట్ల గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సైతం కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొనేలా చూడాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆశయం నెరవేర్చేలా సమర్థవంతంగా కార్యక్రమాలు జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

హాజరుకాని అనుబంధశాఖల అధికారులు..

పొలం పిలుస్తోంది కార్యక్రమానికి అనుబంధశాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుకారుతోంది. కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో అనుకున్న రీతిలో కార్యక్రమం జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల ప్రజాధనంతో నిర్వహిస్తున్న కార్యక్రమం సత్ఫలితాలు ఇవ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పుడంతా 6

డిజిటెల్!

మారిన విద్యా విధానం



నేడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 10(ఆంధ్రజ్యోతి):ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లో జరుగుతుందని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగాహాజరు కావాలని ఆదేశించారు.

బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరూ తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌నెంబరు, మొబైల్ నెంబరుతో అనుసంధానం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్‌పీసీఐ మ్యాపింగ్ ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ కోసమేనని బ్యాంకు ఖాతా లకు ఆధార్, మొబైల్ నెంబరు అనుసంధామన్నారు. జిల్లావ్యాప్తంగా 20,96,877మంది పౌరులు ఉండగా అందులో 18ఏళ్ల పైబడిన వాళ్లు 17,11,043మంది ఉన్నారన్నారు. 14,36,555మంది నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్‌పీసీఐలో తమ బ్యాంకు అకౌంట్‌ను ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరుతో అనుసంధానం చేసుకున్నారన్నారు. 2,74,488మంది ఇంకా తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్, మొబైల్ నెంబరుతో అనుసంధానం చేసుకోవాలన్నారు. వీరందరూ ఎన్‌పీసీఐ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. కాకినాడ జిల్లాలో ఎన్‌పీసీఐ మ్యాపింగ్ ఒకడ్రైవ్ తరహాలో చేస్తున్నారన్నారు. ప్రధానంగా బ్యాంకుల్లో, ప్రధాన పోస్టాఫీసుల్లో సేవింగ్ ఎకౌంట్ ఖాతాలతో ఆధార్ అనుసంధానం జరుగుతుందన్నారు. పోస్టాఫీసుల్లో ఐపీసీఐ సేవింగ్స్ ఖాతాలను కొత్తగా తెరిపించి ఆధార్ అనుసంధానం చేస్తున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ జరుగుతోంది. ఆయా సచివాలయాల పరిధిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఆధార్ అనుసంధానానికి లబ్ధిదారులకు దిశానిర్దేశం చేస్తున్నారన్నారు.

నిర్వహణ గాలికొదిలేశారు

- ఎవ్వరికీ పట్టని గొల్లప్రోలు, చేబ్రోలు రహదారులు
- గతంలో హైవే 216గా ఉన్న రోడ్లు
- బైపాస్‌లు నిర్మించిన తర్వాత ఆర్అండ్‌బీకి అప్పగించని వైనం



గొల్లప్రోలు మండలం చేబ్రోలు ప్రధాన రహదారి పరిస్థితి.. (ఇన్‌సెట్‌లో) గొల్లప్రోలు మెయిన్‌రోడ్డుపై గోతులు

గొల్లప్రోలు, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): ఒకప్పుడు ఆరోడ్లు జాతీయ రహదారిగా ఉండేవి. బైపాస్‌రోడ్లు నిర్మించిన తర్వాత ఈ రహదారులను ఆర్అండ్‌బీకి అప్పగించాల్సిన ఎన్‌హెచ్ విభాగం ఆ బాధ్యతను విస్మరించింది. ఇప్పుడు ఆ రోడ్లు ఎవరికీ చెందట్లేదు. నిర్వహణ మాదికాదంటే మాదికాదని గాలికొదిలేశారు. అధ్వాన రహదారులతో అగ చాట్లు తప్పట్లేదు.

కత్తిపూడి-కాకినాడ-పామర్రు మధ్యగల రోడ్డును 216వ జాతీయ రహదారిగా గుర్తించిన తర్వాత అప్పటివరకూ ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్న గొల్లప్రోలు పట్టణంలోని ప్రధాన రహదారితోపాటు చేబ్రోలు గ్రామ పరిధిలో ఉన్న మెయిన్‌రోడ్డు ఎన్‌హెచ్ హోదాను పొందాయి. అప్పటినుంచి ఈ రోడ్డు నిర్వహణ బాధ్యతను ఎన్‌హెచ్ విభాగం అధికారులే చూసేవారు. 2014-19 మధ్య కాలంలో తిమ్మాపురంనుంచి కత్తిపూడి వరకూఉన్న 216 హైవేను నాలుగులైన్ల రోడ్డుగా విస్తరించే పనులు చేపట్టారు. ఇందులోభాగంగా పిఠాపురం బైపాస్‌రోడ్డును నాలుగులైన్ల రహదారిగా విస్తరించడంతోపాటు గొల్లప్రోలు పట్టణానికి, చేబ్రోలుకు నూతనంగా బైపాస్‌రోడ్లు నిర్మించారు. వీటి నిర్మాణం 2019,ఫిబ్రవరిలో పూర్తయి వినియోగంలోకి వచ్చాయి. అనంతరం టోల్‌గేటు కూడా ఏర్పాటైంది. గొల్లప్రోలు, చేబ్రోలు బైపాస్‌రోడ్లను అధికారికంగా 216వ హైవేగా గుర్తించారు.

మరీ ఇవి ఎవ్వరివి..

బైపాస్‌రోడ్లు నిర్మించిన తర్వాత ఈ ప్రాంతాల పరిధిలో ఉన్న ప్రధాన రహదారులను ఎన్‌హెచ్ విభాగం ఆర్అండ్‌బీకి అప్పగించాల్సి ఉంటుంది. దీనిప్రకారం గొల్లప్రోలు పట్టణంలోని ప్రధాన రహదారితోపాటు చేబ్రోలు మెయిన్‌రోడ్డును ఆర్అండ్‌బీకి అప్పగించాల్సిన ఎన్‌హెచ్ విభాగం అధికారులు ఆ విషయాన్ని విస్మరించారు. దీనితో 9 కిలోమీటర్ల పొడవు ఉన్న గొల్లప్రోలు, చేబ్రోలు రహదారుల బాధ్యత ఎవరికీ పట్టడం లేదు.

గోతులమయంగా..

ప్రస్తుతం గొల్లప్రోలు ప్రధాన రహదారితోపాటు చేబ్రోలులోని మెయిన్‌రోడ్డు గోతులు, గతుకులమయంగా మారి అధ్వానస్థితికి చేరుకున్నాయి. కొన్నిచోట్ల పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి.మరమ్మతులు నిర్వహించాలని కోరినా అటు ఆర్అండ్‌బీ, ఇటు ఎన్‌హెచ్ విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. గత అయిదేళ్లలో ఈ రహదారులకు కనీస నిర్వహణ చేపట్టలేదు. సుద్దగడ్డ వరద ఉధృతికి గొల్లప్రోలు పట్టణ శివారులోని బ్రిడ్జివద్ద కోతకు గురైతే ఎన్‌హెచ్ అధికారులు పటిష్టపరిచే పనులు నిర్వహించారు.

మాకు సంబంధం లేదు

గొల్లప్రోలు, చేబ్రోలుల్లోని మెయిన్‌రోడ్లు తమకు సంబంధం లేదని ఎన్‌హెచ్-216 విభాగం అధికారులు చెప్తున్నారు. బైపాస్‌రోడ్లు నిర్మించిన తర్వాత వీటికి ఎన్‌హెచ్ హోదా ఉపసంహరించుకున్నామని, అందువల్ల ఆర్అండ్‌బీ అధికారులే బాధ్యత తీసుకోవాలనివారు తెలిపారు. ఎన్‌హెచ్ విభాగం ఆధ్వర్యంలో రహదారులు ఉన్నచోట్ల బైపాస్‌రోడ్లు నిర్మిస్తే ఆ ప్రాంతాల్లో ఉన్న పూర్వ ప్రధాన రహదారులను తమకు అప్పగిస్తూ లేఖ ఇవ్వాల్సిఉంటుందని, కానీ అటువంటి లేఖ ఇవ్వలేదని వారు ఆర్అండ్‌బీ అధికారులు చెప్తున్నారు. ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ విభాగంఅధికారుల మధ్య వివాదం ఇప్పుడు ప్రజలకు శాపంగా మారింది. ఎవ్వరికి వారే తమది బాధ్యత కాదంటూ వదిలివేయడంతో గొల్లప్రోలు, చేబ్రోలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం, కలెక్టర్ జోక్యం చేసుకుని రహదారుల్ని ఆర్అండ్‌బీకి అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్ఎంసీలో.. ర్యాగింగ్ కలకలం

కాకినాడ క్రైం, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): కాకినాడ రంగరాయ వైద్యకళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. శనివారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో హౌస్ సర్జన్‌గా చేస్తున్న శ్రీకాకుళానికి చెందిన జగదీష్ అనే వైద్య విద్యార్థి మద్యం సేవించి మెన్స్ హాస్టల్‌లో అక్రమంగా ప్రవేశించి ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పదిమంది విద్యార్థులను ర్యాగింగ్ చేశాడు. విద్యార్థులను హాస్టల్ రూమ్ నుంచి కారిడార్‌లోకి తీసుకువచ్చి వికృత చేష్టలు చేయాలంటూ వేధించాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు బయట నిలబెట్టాడు. దీంతో అతడి వేధింపులు తాళలేక వారిలో ముగ్గురు ఎదురు తిరగడంతో వారిపై దాడి చేశాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు ఆర్ఎంసీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. దీనిపై యాజమాన్యం సోమవారం సదరు విద్యార్థిపై చర్యలు తీసుకోనుంది.

శరవేగంగా 6

'సాగరమాల'!

మోదీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

కాకినాడసిటీ, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): దేశప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవలంబిస్తున్న నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కాకినాడ గాంధీభవన్‌లో సీపీఐ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో జమిలి ఎన్నికలు తీసుకొస్తోందని, రాజ్యాంగ వ్యతిరేకమైన జమిలీ ఎన్నికలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని అన్నారు. దేశంలో రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలపై నియంత్రణ లేదని, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని కాపాడుకోవాలంటే నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక విధానంపై సీఎం చంద్రబాబు దృష్టికేంద్రీకరించాలని, క్షేత్రస్థాయిలో ఇసుక మాఫియా పెట్రేగిపోతోందన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఈనెల 11న జరిగే ఉద్యమానికి సీపీఐ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఇంటి స్థలాలపై 18న సచివాలయాలవద్ద పేదలందరూ అర్జీలు ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో.. రైతుల ఎదురుచూపులు

- జోరుగా సాగుతున్న పంటకోతలు, మాసూళ్ల ప్రక్రియలు
- ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం మీనమేషాలు
- రైతుల్లో కలవరం



సామర్లకోట చక్కెర కర్మాగార మైదానంలో ఆరబోసిన ధాన్యం రాశులు

సామర్లకోట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ వరిపంట పక్వదశకు చేరుకోవడమే కాదు. పంటకోతలు, మాసూళ్ల ప్రక్రియలు జోరుగా సాగుతున్నాయి. రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇంకా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడంతో రైతులు కలవరం చెందుతున్నారు. వరుస తుపానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌రైతులను సాగు ప్రారంభం నుంచీ తీవ్రంగా నష్టపరుస్తోంది. ఎంతో శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరల లభించకపోవడంతో అయినకాడికి అమ్ముకుని రైతులు మరోవిధంగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల గతనెల 22నే ప్రారంభించామని సివిల్ సప్లయ్ అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఒక్క బస్తా ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని రైతులు చెప్తున్నారు. ఇప్పటికే సామర్లకోట, గండేపల్లి తదితర మండలాల్లో 9,600 హెక్టార్లలో వరిపంట కోతలు పూర్తయినట్లు జిల్లా వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయి నుంచి గణాంక సమాచారాన్ని వెల్లడిస్తున్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కాకినాడ జిల్లావ్యాప్తంగా 5లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం దిగుబడులు అవుతాయని అంచనాలు వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. అందుకు క్షేత్రస్థాయిలో తమనుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏర్పాట్లు చేపట్టకపోవడంపట్ల రైతులు ధాన్యాన్ని తక్కువధరకు అమ్ముకోవాలా అంటూ నిరాశకు లోనవుతున్నారు. ఖరీఫ్ వరిపంట కోతలు సామర్లకోట మండలంలోని పలు గ్రామాల్లో ప్రారంభమై పదిరోజులు పైబడుతున్నా ప్రభుత్వం సివిల్‌సప్లయ్ ద్వారా రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు సోమవారం వరకూ చేపట్టకపోవడంతో వారు కళ్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టలేక, మరోవైపు మారుతున్న వాతావరణ పరిస్థితులకు భద్రపరుచుకోలేక సతమతమవుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్ వరిపంట సాగుకు రైతులు చేసిన అప్పులు తీర్చాలంటే వారివద్ద ఉన్న ధాన్యాన్ని విక్రయించకపోతే అప్పులకు వడ్డీల భారం మరింత పెరగనున్నట్లు అన్నదాతలు కలవరం చెందుతున్నారు.

ఒక టేబుల్.. దానికి చేర్చి ఒక కుర్చీ..ఆ కుర్చీలో మాస్టారు..ఆ వెనుకే బ్లాక్ బోర్డు.. దాని ముందు విద్యార్థులు ఇదీ ఒక నాడు తరగతి గది అంటే.. మరి నేడు.. కాలంతో ఎంత వేగంగా మార్పు వచ్చిందో.. విద్యా విధానంలో కూడా అంతే వేగంగా మార్పులు వచ్చాయి.. ప్రస్తుతం చాలా పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు లేవు.. చాక్‌పీస్‌లు లేవు.. అంతా మారిపోయింది.. ఇప్పుడంతా డిజిటల్ యుగమే.. ఇప్పుడు తరగతిలోకి వెళ్లామంటే.. ఒక చిన్న ప్రొజెక్టర్.. దానికి ఎదురుగా బోర్డులాంటి ఒక తెర.. ప్రొజెక్టర్ ఆన్ చేస్తే చాలు పాఠాలు వస్తాయి.. ఇంటర్నెట్ సహాయంతో మాస్టారు చెబుతుంటే ఎన్నో కొత్త కొత్త విషయాలను విద్యార్థులు కూలంకషంగా నేర్చుకుంటున్నారు. డిజిటల్ చదువులు అభ్యసిస్తున్నారు. కాలంతో పాటు వేగంగా పరుగులు పెడుతున్నారు. నేడు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మారిన విద్యా విధానంపై ప్రత్యేక కథనం.

ఇప్పుడంతా.. డిజిటల్!



మన మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్





చదువులో డిజిటల్ విప్లవం

రాజమహేంద్రవరం అర్బన్/తొండంగి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు టీచర్లు బ్లాక్ బోర్డుపై పాఠాలను చెప్పేవారు. టెక్ట్స్ బుక్కులోని పాఠాన్ని అంశాలవారీగా తెల్లని చాక్‌పీస్‌తో నల్లని బోర్డుపై రాస్తూ విద్యార్థులకు వివరించేవారు. ఇదంతా ఒకప్పటి మాట. కాలం మారింది. తరగతి గదుల్లో బ్లాక్‌బోర్డు చదువులకు కాలం చెల్లింది. మారిన కాలానికి అనుగుణంగా విద్యాబోధనలోను సమూల మార్పులు వచ్చాయి.సంప్రదాయ విద్యాబోధనకు స్వస్తిపలికి, డిజిటల్ విప్లవం వైపు బోధనా విధానం ముందుకెళుతోంది. నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాఠశాలల్లో విద్యా విధానంపై ప్రత్యేక కథనం.

» సరికొత్తగా విద్యావిధానం
» బ్లాక్‌బోర్డులేవ్.. చాక్‌పీసుల్లేవ్
» ప్రస్తుతం ఐఎఫ్‌పీల పాఠాలు
» మారిన విద్యాబోధన
» పరిమితంగా గ్రీన్‌బోర్డుల విధానం
» నాడు బోర్డుపై బొమ్మలకే పరిమితం
» నేడు అన్నీ కళ్ల ముందు ప్రత్యక్షం
» చూస్తున్నారు..నేర్చుకుంటున్నారు
» విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి
» సమయం ఆదా,అంశాలపై స్పష్టత
» కాలంతో మారుతున్న చదువు
» స్మార్ట్‌గా తరగతి గదులు

సంపద కంటే విద్య గొప్పది

నేడు జాతీయ విద్యా దినోత్సవం

కాకినాడ రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మనదేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. నవంబరు 11న ప్రతి ఏటా ఆయన జయంతి సందర్భంగా మనదేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.భారతదేశ స్వాతంత్య్రం పొందిన వెంటనే దేశంలోని పాఠశాల విద్యావిధానంలో మరో పెద్ద మార్పు కనిపించింది.కొత్తగా ఏర్పాటైన రిపబ్లిక్ ఆఫ్ ఇండియా 6 నుంచి 14 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత పాఠశాల విద్య అందించాలనే లక్ష్యంతో ఉంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 45లో నిర్దేశిక విధానంగా ఉన్న వాస్తవం నుంచి చూడవచ్చు.

బోధనా పద్ధతులు రెండు రకాలు

1.ఉపాధ్యాయ కేంద్రీకృత ఉపగమం
మొదటి దానిలో ఉపన్యాస పద్ధతి, ప్రదర్శనా పద్ధతి ఉంటాయి.
2.విద్యార్థి కేంద్రీకృత ఉపగమం.
రెండో దానిలో క్రీడా పద్ధతులు, డాల్టన్ పద్ధతి, ప్రాజెక్టు పద్ధతి. విద్యార్థి కేంద్రీకృత ఉపగమంలో శాస్త్రీయ పద్ధతి, ఆగమన, నిగమన, సంశ్లేషణ, విశ్లేషణ, ప్రయోగాలు, సమస్యా పరిష్కార, అన్వేషణ పద్ధతులున్నాయి.

సమయం ఆదా

గతంలో ఒక అంశాన్ని వివరించేందుకు ఉపాధ్యాయులు తయారు చేసుకున్న బోధనోపకరణాలు, పాఠశాలలో విరిగిన మేప్, విరిగిన గ్లోబు మాత్రమే అందుబాటులో ఉండేవి. వీటి ద్వారా అంత స్పష్టత, కచ్చితత్వం లేకపోవడం వల్ల ఒకపట్టాన అర్థం కాక సామాన్య విద్యార్థులు అవస్థలు పడేవారు. నేడు అదే అంశానికి సంబంధించిన దృశ్యాన్ని ప్రదర్శించడంతో సులభంగా అర్థం చేసుకునే వీలు కలుగుతోంది. దీనివల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమయం ఆదా అవుతోంది. ఇతర ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఆసక్తి కలిగించే విధంగా భిన్నమైన రీతిలో బోధన సాగించినా దాన్ని ఐఎఫ్‌పీల ద్వారా నెట్ వినియోగించి వాటితో ముఖాముఖి పాల్గొనే అవకాశం విద్యార్థులకు కలుగుతోంది. ప్రపంచీకరణకు అనుగుణంగా విద్యార్థి విశ్వమానవుడిగా రూపుదిద్దుకోవడానికి విద్యావ్యవస్థలో డిజిటలైజేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

విద్యా విధానంలో మార్పులను స్వాగతిస్తాం..

మార్పులను ఏం వచ్చినా స్వాగతిస్తాం. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండాలి. మారుతున్న కాలంతో విద్యా విధానం లోనూ మార్పులు వచ్చాయి. టీచర్లు ఆ పద్ధతిని అనుసరిస్తున్నారు. చాలా పాఠశాలల్లో డిజిటల్ విద్య బోధనకు మెరుగులద్దారు. విద్యార్థి మైండ్ సెట్‌కు అనుగుణంగా బోధన జరిగితేనే ప్రయోజనం కలుగుతుంది. ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా బోధించే పరిస్థితి తరగతి గదిలో ఉండాలి.బోధనేతర పనులు అనేకం టీచర్లకు అప్పగిస్తూ బోధన జరిగిపోవాలంటే సాధ్యం కాదు. తరగతిలో విద్యార్థికి అనుకూలమైన వాతావరణం ఉండాలి. టీచర్లు సంసిద్ధం చేయాలి.

-ఎ.షరీఫ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ఏమిటీ ఐఎఫ్‌పీ పానల్స్..


పాఠశాలల్లో బ్లాక్‌బోర్డు స్థానంలో ఆడియో, వీడియో, టీవీల్లో బోధన జరిగేది. ఇప్పుడు మరింత అడ్వాన్సు టెక్నాలజీ తరగతి గదుల్లోకి ప్రవేశించింది. ఒకప్పుడు కన్నులు పడిన నల్లబల్లపై పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు, నేడు తరగతిలో ఐఎఫ్‌పీ ద్వారా దృశ్య, శ్రవణ మాధ్యమంలో అంశాలు నేర్చుకుంటున్నారు. గ్రీన్‌బోర్డు, ఫ్లాట్ పానల్స్, ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్) విధానంతో స్మార్ట్ టీవీలు రావడంతో తరగతి గదుల్లో బోధనలో తీరుతెన్నులే మారిపోతున్నాయి. సోషల్ మీడియాలో ఉండే వీడియోస్ని ఇందులో ఉంటాయి.ఈ విధానంలో ఉపాధ్యాయుడు డైరెక్ట్‌గా ఇంటర్నెట్ నుంచి మరింత కంటెంట్‌ను తీసుకొచ్చి పిల్లలకు వీడియోల రూపంలో బోధించే వెసులుబాటు ఉంటుంది. ఈ విధానంలో ఉపాధ్యాయుడు టెక్ట్స్‌బుక్‌లోని కంటెంట్‌కు అదనంగా విస్తృతమైన సమాచారాన్ని విద్యార్థికి అందించే వీలుంటుంది. ఐఎఫ్‌పీ ఫ్లాట్ పానల్స్ విధానంలో వాట్సాప్, గూగుల్‌తోపాటు యూట్యూబ్ కూడా ఉంటుంది.రాష్ట్రంలో దాదాపు అన్ని హైస్కూళ్లలో ఈ ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఎలిమెంటరీ స్కూళ్లలో అక్కడక్కడా తప్ప చాక్‌పీస్, బ్లాక్‌బోర్డు విద్యాబోధన లేదు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్ రాకతో బోధన రూపురేఖలే మారిపోయాయి. ఈ విధానంలో బోధన పిల్లలకు మరింత అడ్వాంటేజ్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఐఎఫ్‌పీ కంటే ముందు గ్రీన్‌బోర్డులు, ఫ్లాట్‌పానల్స్ అందుబాటులోకి వచ్చినా వాటి ద్వారా బోధన పరిమితంగా పరిధిలోనే జరిగేది. గ్రీన్‌బోర్డు ఒక్కసారి ఫ్లాట్‌పానల్‌గాను, స్క్రీన్‌గాను ఉపయోగించుకునే వీలుంటుంది. ఐఎఫ్‌పీ పానల్స్‌తో బోధన అడ్వాన్స్‌గా మారింది.

ఇసుక పలక నుంచి.. ఈ-పలక



చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాలం మారుతోంది. మారుతున్న కాలానుగుణంగా జీవన విధానాలు మారుతున్నాయి. ఇసుక పలక నుంచి ఈ-పలక వరకు మార్పులొచ్చాయి. పూర్వం ఇసుకను పాఠశాల ప్రాంగణంలో నేలపై చతురస్రాకారంగా పరిచి దానిపై అక్షరాలను దిద్దించేవారని పెద్దలు చెబుతుండేవారు.కాలక్రమంలో చెక్క ఫ్రేంతో కూడిన రాతి పలకలు, బలపాలు వచ్చాయి.ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న పల్లెల్లో సైతం డిజిటల్ బోధన జరుగుతోంది.కనీసం ఆర్థిక స్తోమత కలిగి ఉన్న ఇళ్లల్లో ఈ-పలకలు పిల్లల చేతిలో కనిపిస్తున్నాయి. విద్యార్థులకు తేలిగ్గా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధనా విధానాన్ని అనుసరిస్తున్నారు.మన్యంలో ఆదివాసీ చిన్నారులకు అర్థమయ్యే రీతిలో ప్రభుత్వం కోయభారతి పేరిట పాఠ్యపుస్తకాలు ముద్రించి బోధన చేపట్టింది.ఈ ఏడాది చింతూరు డివిజన్‌లో 15 పాఠశాలల్లో ఈ తరహా బోధన సాగుతోంది.ప్రభుత్వం ఆదివాసీ యువతనే ఉపాధ్యాయులుగా నియమించి వారికి నెలకు రూ.5 వేల వంతున గౌరవ వేతనం చెల్లిస్తోంది.ఈ క్రమంలో ఒకటి నుంచి మూడో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కోయభారతి బోధిస్తున్నారు.దాంతో కాలంలో పాఠశాలల సంఖ్య మరింతగా పెరుగుతుంది. తెలంగాణలో ఈ ఏడాది ఈ తరహా బోధనకు 219 పాఠశాలలను ఎంపిక చేశారు.

సబ్బుబిళ్లపై అబుల్ కలామ్ ఆజాద్



సబ్బు బిళ్లపై చెక్కిన అబుల్ కలామ్ ఆజాద్ చిత్రంతో గోవిందరాజులు

గొల్లప్రోలు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సోప్ కార్వింగ్ ద్వారా సబ్బు బిళ్లపై డాక్టర్ మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ చిత్రాన్ని చెక్కి చిత్రించారు గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆజాద్ చిత్రాన్ని చెక్కినట్టు గోవిందరాజులు తెలిపారు.విద్యార్థులకు ఆజాద్ గురించి,విద్యామంత్రిగా ఆయన చేసిన సేవలు గురించి వివరిస్తానని చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు..

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

• ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు..
• కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాలులో సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్
• అభ్యర్థితోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి
• నేడు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్న కాకినాడ జిల్లా కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం అవుతుంది. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాలులో ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. కలెక్టరేట్ ప్రాంగణంలోకి మూడు కార్లకు అనుమతి ఇస్తారు. కోర్టు హాలులో నామినేషన్ సమర్పించేందుకు అభ్యర్థితోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి ఇస్తారు. అభ్యర్థులకు ఉండే సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ విడుదల చేస్తారు. నామినేషన్ల పరిశీలనకు ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించారు. ఈనెల 18వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 19న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈనెల 21న నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. డిసెంబరు 5న పోలింగ్, డిసెంబరు 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మొత్తం ఓటర్లు 16,316 మంది

ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 16,316 మంది ఉన్నారు. మొత్తంగా 116 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

ఆరు జిల్లాల నుంచి కాకినాడకే కావాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఆరు జిల్లాల నుంచి కాకినాడ కలెక్టరేట్‌కు రావాలి. వీటిలో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉన్నాయి.

ఎమ్మెల్సీ మృతి చెందడంతో ఉప ఎన్నిక

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉభయగోదావరి ఎన్నికైన పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ గతేడాది డిసెంబరు 15న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఈ ఉపఎన్నిక జరుగుతుంది. 2021లో జరిగిన ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్ సాబ్జీ ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన పదవీకాలం 2027, మార్చి 29వతేదీ వరకు ఉంది. రోడ్డుప్రమాదంలో మృతి చెందడం వల్ల ఉపఎన్నిక అనివార్యమైంది.

సత్యదేవుడి గిరిప్రదక్షిణలో మార్పులు

• వేర్వేరుగా స్వామి, అమ్మవార్లు.. సత్యరథం ప్రదక్షిణలు
• 15న ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్లు.. మధ్యాహ్నం 2.30గంటలకు సత్యరథం
• గతంలో రెండూ ఒకేసారి • భక్తుల సత్యరథం కూడా గిరియాత్రకు ప్రచారం
• ఉదయం పాల్గొనేందుకే భక్తుల ఆసక్తి • ఎండవేడి, పౌర్ణమి ఉపవాసాలతో ఇబ్బంది
• 1.50 లక్షల మంది విచ్చేస్తారని అంచనా • భక్తుల కోసం 15 స్టాల్స్

అన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడు కొలువుదీరిన రత్న, సత్యగిరిల ప్రదక్షిణకు స్వామి సిద్ధమవుతున్నాడు. ప్రతిఏటా కార్తీకపౌర్ణమినాడు లక్షలాది మంది భక్తులతో సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి అమ్మవార్లు పల్లకిలో ముందుకెళ్తుండగా మధ్యలో సత్యరథంతో భక్తులు సత్య, రత్నగిరుల చుట్టూ ప్రదక్షిణ చేసేందుకు పోటీ పడేవారు. ఈనెల 15న కార్తీకపౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ ఏడాది అధికారులు తీసుకున్న నిర్ణయంతో భక్తుల్లో సందిగ్ధం, అయోమయం నెలకొన్నాయి. ఆలయ సంప్రదాయం ప్రకారం ఉదయం 8 గంటలకు పల్లకిలో స్వామి, అమ్మవార్లు, పండితులు తొలిపావంచా వద్ద బయలుదేరుతుండగా మధ్యాహ్నం 2.30 గంటలకు సత్యరథం బయలుదేరుతుందని, గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులు సత్యరథం కూడా మధ్యాహ్నం పాల్గొనాలని దేవస్థానం ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించింది. భక్తులు మాత్రం అధికసంఖ్యలో ఉదయం స్వామి, అమ్మవార్ల పల్లకి వెంబడి గిరి ప్రదక్షిణ చేసేందుకు మాత్రమే ఆసక్తి చూపుతున్నారు. కార్తీక పౌర్ణమికి ఆడ, మగ తారతమ్యం లేకుండా అధిక సంఖ్యలో భక్తులు ఉపవాసాలు ఉండడం, మండుటెండలో ఉపవాసంతో కాళ్లకి చెప్పులు లేకుండా 5 గంటలు నడవాల్సి రావడం ఒక కారణం కాగా పౌర్ణమి పూజల సాయంత్రం తమ ఇళ్ల వద్ద పూజలు చేపట్టాల్సి ఉండడం మరో కారణంగా చెబుతున్నారు. దేవస్థానం అధికారులు మాత్రం ఉదయం, మధ్యాహ్నం భక్తులు పాల్గొన్నవారికి సంబంధించి సౌకర్యాలను ఉదయం నుంచే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 15 స్టాల్స్ ద్వారా దాతల సహకారం, దేవస్థానం నిధులతో మంచినీరు, మజ్జిగ, పండ్లు పంపిణీ చేపడుతున్నట్లు పీఆర్వో విభాగ అధికారులు పేర్కొన్నారు.

మార్పునకు కారణమిదే..

కార్తీకపౌర్ణమి సందర్భంగా చేపట్టే గిరిప్రదక్షిణలో భక్తులు పాల్గొనే సమయం మధ్యాహ్నానికి మార్చడానికి ప్రధాన కారణం స్వామిదర్శనానికి విచ్చేసే భక్తులతోపాటు గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులతో కొండపై ఆలయమంతా నిండిపోయి పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని భావిస్తున్నారు. స్వామిదర్శనాలు, వ్రతాల కోసం పౌర్ణమి ముందు రోజు రాత్రికే లక్షలాది మంది రావడం, మరుసటిరోజు గిరిప్రదక్షిణ భక్తులతో కిక్కిరిసిపోవడంతో జాగ్రత్తల దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఒకానొక దశలో పశ్చిమ రాజగోపురం తలుపులు మూసివేయాల్సి రావడం, మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి సామాన్యులు ఇబ్బందిపడడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్వామివారి గిరిప్రదక్షిణ తేదీని కార్తీకపౌర్ణమి కాకుండా మరో తిథిని సూచించాలని ముందు అనుకున్నా దేవస్థానం పండితులు ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని మార్చకూడదని తెలపడంతో గిరిప్రదక్షిణ తిథి మార్పుపై వెనకడుగు వేశారు.



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తజన సమూహం (ఫైల్‌ఫొటో)

భక్తులకు ఇబ్బంది కలగకూడదనే ఈ నిర్ణయం

ఈవో రామచంద్రమోహన్



అన్నవరం సత్యదేవుడి ఆలయంలో కార్తీకపౌర్ణమికి గిరిప్రదక్షిణ భక్తులతో 2లక్షల మంది విచ్చేస్తుంటారు. ఆలయ ఆచార సంప్రదాయాలు కొనసాగించేందుకు ఉదయం 8 గంటలకు సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు పల్లకిలో సత్య, రత్నగిరి చుట్టూ తిరుగుతారు. మధ్యాహ్నానికి రత్నగిరి కొండ వ్రతాలు చేసుకునే భక్తులు తిరుగు ప్రయాణంతో కొంత ఖాళీ అవుతుంది. ఆ సమయంలో గిరిప్రదక్షిణ భక్తుల చేరికతో వారి ఇబ్బందులు తొలగుతాయి. దేవస్థానం తరపున ఏర్పాట్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతాయి. భక్తుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం.



ఒకవైపు కొట్టుకుపోయిన కాజ్‌వే

కోట సత్తెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

నిడదవోలు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తిమ్మరాజుపాలెంలోనున్న కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి పూజలు జరిపారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై దూప హారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి క్షీర, మహా నివేదన చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి మొత్తం రూ.90,464 ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అండ్ ఛైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

కాజ్‌వే ఏదీ

• ప్రమాదకరంగా ప్రయాణం
• 20 గ్రామాల ప్రజలకు ఇక్కట్లు
• పట్టించుకోని అధికారులు

రాజవొమ్మంగి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్లిమెట్ల కాలనీ-నెల్లిమెట్ల గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డు మధ్యలో ఉన్న కాజ్‌వే గతంలో వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో సుమారు 20 గ్రామాల ప్రజలు ప్రమాదకర రీతిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు అధికంగా కాజ్‌వే వద్దకు రావడంతో ఒకవైపు కొట్టుకుపోయి పక్కన చిన్న దారే మిగిలింది. సుమారు 20 గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రమాదభరితంగా ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. నిత్యం పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇక్క నిర్మాణ సామగ్రి తెచ్చేందుకు భారీ వాహనాలు ఈ దారిలో వెళ్లేందుకు అవకాశం లేదు. దీంతో మినీ వ్యాన్‌కు అధిక మొత్తంలో సొమ్ములు చెల్లించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కాజ్‌వే కొట్టుకుపోవడంతో ఏలేశ్వరం-తాళ్లపాలెం సర్వీసును ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. వరదల సమయంలో ప్రమాదాలు జరగకుండా చూసేందుకు మాత్రమే అధికారులు కాజ్‌వేకు ఇరువైపులా పహారా ఉంటున్నారు. వరదల అనంతరం ఏ ప్రమాదం జరిగిన వారికి పట్టదా అని దండకారణ్య విమోచన సమితి సౌత్ రీజియన్ ప్రెసిడెంట్, రంపచోడవరం ఆదివాసి జేఏసీ ఛైర్మన్ వంతు బాలకృష్ణ ప్రశ్నించారు. అత్యవసర సమయంలో మండల కేంద్రమైన రాజవొమ్మంగి వచ్చేందుకు కూడా ప్రమాదకరంగా ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి కాజ్‌వేకి తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని, పాలకులు శాశ్వత పరిష్కారం చూపాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు.

శరవేగంగా 'సాగరమాల'!


సామర్లకోటలో చకచకగా జాతీయ రహదారి పనులు
10 కిలోమీటర్ల పొడవున హైవే ఫోర్‌లైన్లు విస్తరణ

సామర్లకోట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట-కాకినాడ మధ్య 'సాగరమాల' ప్రాజెక్టులో భాగంగా జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సామర్లకోట ఏడీబీ రోడ్డు రాక్ సిరామిక్ సమీపం నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వెనుక నుంచి చక్కెర కర్మాగార యార్డు, భీమేశ్వరాలయం వెనక నుంచి ఉండూరు సమీపాన తిరిగి ఏడీబీ రోడ్డుకు అనుసంధానం చేస్తూ పనులు చకచకా నిర్వహిస్తున్నారు. చక్కెర కర్మాగార యార్డు నుంచి గోదావరి కాలువపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెన పనుల్లో భాగంగా ఆర్‌సీసీ గడ్డర్లను వంతెన స్తంభాలపై చేర్చే అతిక్లిష్టమైన పనులను ఆదివారం నిర్వహించారు. కెనాల్ రోడ్డులో కొన్ని గంటలపాటు వాహనాల రాకపోకలను నిలిపివేసి వంతెనకు ఇరువైపులా ఒక్కొక్కటీ 150 టన్నుల సామర్థ్యంతో రెండు భారీ క్రేన్‌లతో ఆర్‌సీసీ గడ్డర్లను ఏర్పాటు చేశారు. రూ.230కోట్లతో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో సాగరమాల రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. 10కిలోమీటర్ల పొడవుగల ఈ జాతీయ రహదారి ఫోర్‌లైన్లు రోడ్డుగా విస్తరించనుంది. సామర్లకోట పట్టణ శివారున రైలు పట్టాలు దాటుతూ, చక్కెర కర్మాగార యార్డు మీదుగా కెనాల్‌రోడ్డు, గోదావరి కాలువలను దాటేందుకు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. భీమేశ్వరాలయం వెనకనుంచి వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుంచి ఏలేరు కాలువ, గోదావరి కాలువ, వీకే రాయపురం పంట కాలువలు కాకినాడ రైల్వేట్రాక్‌ను దాటేందుకు మరో మూడు కిలోమీటర్ల ఫ్లైఓవర్ వంతెనను నిర్మిస్తున్నారు. ఇప్పటికే వంతెనల నిర్మాణ పనులు 50శాతం పైబడి పూర్తి చేయగా అదే రీతిలో రోడ్డు నిర్మాణ పనులు సైతం నిర్వహిస్తున్నారు.



భారీ క్రేన్‌లతో ఆర్‌సీసీ గడ్డర్లను వంతెన పైకి చేరుస్తున్న దృశ్యం

ఏజెన్సీలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సుడిగాలి పర్యటన


పొల్లూరు జలపాతాన్ని సందర్శిస్తున్న మూర్తి

మోతుగూడెం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ బీఎస్ఎస్ మూర్తి ఆదివారం ఏజెన్సీలో సుడిగాలి పర్యటన చేశారు. ఫారెస్ట్ ఆఫీస్‌ను సందర్శించి ఫైల్స్ తనిఖీ చేశారు. అనంతరం పొల్లూరు వాటర్ ఫాల్స్‌కి వెళ్లి అక్కడి సమస్యలను డీఎఫ్‌వో బబితను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ జలపాతాల వద్ద మరణాలను అరికట్టేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. జలపాతం వద్ద ఆఫ్ గ్రిల్స్ పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు పర్యాటకులను అనుమతించరాదన్నారు. లక్కవరం రేంజర్ నానాజీ, డీఆర్‌వో భానుప్రకాష్, ఎఫ్ఎస్‌వో మోహన్, ఎఫ్‌బీవో వెంకటేష్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పాపికొండలుకు పోటెత్తిన పర్యాటకులు


పాపికొండలు వెళ్లేందుకు సిద్ధమైన బోట్లు

దేవీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ఆదివారం సెలవు దినం కావడంతో పాపికొండలు విహార యాత్రకు పర్యాటకులు పోటెత్తారు. ఉభయ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచి అనేక మంది వచ్చారు. మండలంలోని పోశమ్మగండి బోటు పాయింట్ నుంచి గోదావరి పరీవాహక ప్రాంతాల మీదుగా సుమారు ఏడు బోట్లలో 400 మంది పాపికొండలు సందర్శనకు వెళ్లారు. పేరంటాలపల్లిలో ఉన్న శివుడిని దర్శించుకుని సందడి చేశారు.

ప్రతిభాన్వేషణ

- కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలకు వేళాయె
- పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు
- ఈ నెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలి
- విజేతలకు నగదు బహుమతులు
- 8, 9, 10 విద్యార్థులకు మంచి అవకాశం



రాయవరం/అమలాపురం రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభతో పాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు కౌశల్ సైన్స్ క్విజ్‌తో పాటు పోస్టర్-2024 పేరుతో భారతీయ విజ్ఞాన మండలి (బీవీఎం), ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) సంయుక్తంగా నిర్వహించే పోటీలకు ఇటీవల ప్రకటన విడుదలైంది. ఏపీలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు మూడు దశల్లో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విజేతలైన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రం, నగదు బహుమతులు అందజేయనున్నారు. ఆయా పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బీవీఎంఏపీ.ఆర్‌జీ వైబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నవంబరు 15 వరకు అవకాశం ఉంది.

పరీక్ష నిర్వహణ ఇలా...

పాఠశాల స్థాయిలో స్క్రీనింగ్ పరీక్ష (ఆన్‌లైన్‌లో) నవంబరు 20, 21, 21 తేదీల్లో, జిల్లా స్థాయిలో డిసెంబరు 6న, రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 29, 30 తేదీల్లో నిర్వహిస్తారు.

జిల్లా స్థాయిలో ఎంపిక ఇలా: పాఠశాల స్థాయిలో జరిగే స్క్రీనింగ్ పరీక్షలో మొదటి 20 స్థానాల్లో నిలిచిన 8, 9, 10 తరగతి విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. అందులో మొదటి రెండు స్థానాలు పొందిన వారికి రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 30న విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ వద్ద నిర్వహిస్తారు.

ఏ పోటీ ఎలా:

పోస్టర్-1 (8వ తరగతి విద్యార్థులు ఇద్దరు మాత్రమే) జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు పోస్టర్ తయారుచేసి రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించాలి.

టాపిక్: రీ సైక్లింగ్ ఆఫ్ వేస్ట్ మెటీరియల్ (లేదా) బయోడైవర్సిటీ అండ్ సాయిల్ హెల్త్.

పోస్టర్-2: విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయ కృషి (9వ తరగతి విద్యార్థులు ఇద్దరు మాత్రమే) జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు పోస్టర్ తయారు చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శించాలి.

టాపిక్: సర్ సీవీ రామన్ లఫ్ అండ్ కాంట్రిబ్యూషన్స్ (లేదా) ఇండియన్ సైంటిఫిక్ అచీవ్‌మెంట్స్


రాయవరం మండలం వెదురుపాక హైస్కూల్‌లో కౌశల్ సైన్స్ పోటీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థులు

లఘు చిత్రం:

10వ తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులు మాత్రమే అర్హులు. పాఠశాల, జిల్లా స్థాయిల్లో పరీక్షలకు సిలబస్ (10వ తరగతి గణితం, విజ్ఞాన శాస్త్రం, సాంఘిక శాస్త్రం (బయోగ్రఫీ అండ్ భారత్‌దర్శన్), విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయుల కృషి.

రాష్ట్ర స్థాయి పోటీల్లో: రెండు నిమిషాల వైజ్ఞానిక లఘు చిత్రాన్ని రూపొందించాలి. సులభ సూత్రాలను ఉపయోగించి రూట్2 విలువ కనుగొనుట (లేదా) ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తల పరిశోధనల (17వ శతాబ్దానికి పూర్వం)పై రీల్స్ తయారు చేయాల్సి ఉంటుంది.

విజేతలకు నగదు బహుమతులు

జిల్లా స్థాయిలో విజేతలకు రూ.4,500 ప్రథమ, రూ.3వేలు ద్వితీయ బహుమతులుగా అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతకు రూ.15వేలు, ద్వితీయ విజేతకు రూ.12వేలు, తృతీయ విజేతకు రూ.9వేలు, రూ.6వేలు చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో జిల్లా స్థాయి విజేతలకు రూ.1500, రూ.వెయ్యి, రాష్ట్ర స్థాయిలో రూ.5వేలు ప్రథమ, రూ.5వేలు ద్వితీయ, రూ.2వేలు తృతీయ బహుమతులతో పాటు రూ.1,500 చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. వైజ్ఞానిక లఘు చిత్రాలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో రూ.1,500, రూ.వెయ్యి, రాష్ట్ర స్థాయిలో రూ.5వేలు ప్రథమ,రూ.3వేలు ద్వితీయ, రూ.2వేలు తృతీయ బహుమతులతో పాటు రూ.1500 చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విజేతలకు గవర్నర్ బహుమతులు అందజేస్తారు.

జిల్లా స్థాయి వరకు ఆన్‌లైన్‌లోనే పరీక్షలు

టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి
కౌశల్ రాష్ట్ర అకడమిక్ కో-ఆర్డినేటర్, అమలాపురం



పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కౌశల్-2024 పోటీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి. విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయించుకోవాలి. మరిన్ని వివరాలకు 8142035942, 9491943814 నెంబర్లను సంప్రదించాలి.

మేధస్సును వెలికితీసేందుకే...

వై.సూర్యనారాయణ, ఎంఈవో-2, రాయవరం



విద్యార్థుల మేధస్సును, సామర్థ్యాలను వెలికి తీసేందుకు కౌశల్ పోటీలు ఉపయోగపడతాయి. ఇందులో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించాం.

సద్వినియోగం చేసుకోవాలి

సాయన్న, పీఎస్ టీచర్, రాయవరం హైస్కూలు



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కౌశల్ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయి. ఈ ఏడాది జరిగే పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.


సత్యదేవుని దర్శనానికి బారులు తీరిన భక్తులు

నమో సత్యదేవా

- రత్నగిరికి పోటెత్తిన భక్తులు
- ఒక్కరోజు ఆదాయం రూ.70 లక్షలు

అన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని సన్నిధిలో కార్తీక మాస రద్దీ క్రమేపీ పెరుగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పోటెత్తగా వివిధ విభాగాల ద్వారా ఒక్కరోజు సుమారు రూ.70లక్షలు ఆదాయం లభించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వ్రతాలు, రెండు గంటల నుంచి సర్వదర్శనాలను ప్రారంభించారు. ఉదయం అంతరాలయ దర్శనాలు నిలుపుదల చేసి శీఘ్ర దర్శనానికి అనుమతించారు. 6,352 జంటలు సత్యదేవుని వ్రతమాచరించాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో రామచంద్రమోహన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉచిత దర్శనానికి మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి రెండుగంటల సమయం భక్తులు వేచియుండాల్సి వచ్చింది.

ప్రతిఏటా కార్తీక పౌర్ణమి సాయంత్రం నిర్వహించే పంపా హారతులను నదిపై చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటివరకు పంపా హారతులను తీరం ఒడ్డు నుంచి ఇచ్చారు. ఇకపై రిజర్వాయర్లో నదీమతల్లికి స్వామివారి తెప్పోత్సవానికి వినియోగించే పంటుపై అర్చకస్వాములు హారతి ఇచ్చేలా మార్పులు చేశారు. సుమారు రెండు గంటల పాటు ఈ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరగనుంది. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం, వైదిక కమిటీ సభ్యులు చామర్తి కన్నబాబు, ఇంజనీరింగ్ అధికారులు రామకృష్ణ, రాంబాబు, ఎలక్ట్రికల్ డీఈ సత్యనారాయణ పరిశీలించారు.

రత్నగిరికి ఇంటెలిజెన్స్ డీజీ ప్రకాష్ కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సత్యదేవుని దర్శించి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.



హారతి ఇచ్చే పంటును పరిశీలిస్తున్న వైదిక కమిటీ సభ్యులు, అధికారులు, ఇంటెలిజెన్స్ డీజీకి వేదాశీర్వచనం ఇస్తున్న పండితులు



గంజాయి తరలిస్తున్న కారు, పట్టుకున్న వ్యక్తిని చెట్టుకు కట్టేసిన ఎటపాక గ్రామస్తులు

సినీ ఫక్కీలో...

- కారులో గంజాయితో పరారీకి యత్నం
- తప్పించుకునే యత్నంలో ఎటపాకలో వీధిలో మేకల గుంపుని ఢీకొట్టిన కారు
- అనుమానాస్పదంగా ఉండడంతో వెంబడించి పట్టుకున్న ఎటపాక గ్రామస్తులు
- నిందితుడిని పట్టుకుని చెట్టుకు కట్టేసిన వైనం
- 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎటపాక పోలీసులు

ఎటపాక, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కారులో గంజాయి తరలిస్తూ వాహన తనిఖీల్లో పోలీసులను తప్పించుకునే యత్నంలో పరారవుతుండగా గ్రామస్తులు వెంబడించడంతో ఎట్టకేలకు దొరికిపోయాడు నిందితుడు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. బొజ్జిగుప్ప నుంచి ఎటపాక మీదుగా భద్రాచలం వైపు వస్తున్న కారును పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. కారును ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో పోలీసులు అనుమానంతో వెంబడించారు. దాంతో గంజాయి స్మగ్లర్లు తప్పించుకునే యత్నంలో కారును ఎటపాకలోని గొల్ల బజారు వీధిలోకి తిప్పారు. ఆ సమయంలో రహదారిపై మేకల గుంపును, ఆ తర్వాత పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. మేకల కాళ్లు విరగడంతో కాపరి కారుపై రాళ్లు విసిరాడు. అనంతరం కేకలు వేయడం, కారు అనుమానాస్పదంగా ఉండడంతో గ్రామస్తులు ఆ కారు వెంటపడ్డారు. ఎటపాక నుంచి మేడువాయి మార్గంలో వెళ్లే ప్రయత్నం చేసి చివరకు రహదారి సౌకర్యం లేక కారు ఆగిపోవడంతో గ్రామస్తులు పట్టుకున్నారు. ఇద్దరిలో ఒకరు పరారు కాగా మరొక వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని చెట్టుకు కట్టేశారు. దాంతో పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని, నిందితుడితో పాటు కారుని స్వాధీనం చేసుకున్నారు. అందులో 100 కిలోల గంజాయి మూటల్లో వున్నట్టు సమాచారం. కాగా పారిపోయిన నిందితుడిని కూడా తర్వాత పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గంజాయి రవాణాలో సూత్రధారుల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.


వ్యాన్, గంజాయిని స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్న వ్యక్తులతో మోతుగూడెం పోలీసులు

గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్టు

మోతుగూడెం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం ఎస్ఐ శివనారాయణకు వచ్చిన సమాచారంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా గంజాయి దొరికింది. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి పెద్దపాకలు గ్రామం నుంచి మహారాష్ట్ర తరలిస్తున్న నాసిక్‌కు చెందిన శుభం దాల్వి, రోహన్‌లను మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద 160 కిలోల గంజాయితో పట్టుకున్నారు. దాని విలువ రూ.8 లక్షలు ఉంటుంది. నిందితుల వద్ద నుంచి ఒక ఐషర్‌వ్యాన్, రెండు మొబైళ్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తనిఖీల్లో ఏఎస్ఐ రాజేశ్వరరావు, హెచ్‌సీ పురుషోత్తం, పీసీ ఈశ్వరరావు, ఏఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు దారి మళ్లింపు

సామర్లకోట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు-వట్లూరు ట్రాక్‌లో ట్రాఫిక్ నిర్వహణ పనులు జరుగుతున్న సందర్భంగా విజయవాడ, విశాఖపట్నం మార్గాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించినట్టు విజయవాడ రైల్వే పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూప్‌కర్ ఉత్తర్వులు జారీ చేశారు. సామర్లకోట రైల్వే ఉన్నతాధికారి అందించిన సమాచారం ప్రకారం దారి మళ్లించిన రైళ్లు ఇవే...

ధనబాద్-అలపూజ (13351) బొకారో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12 తేదీల్లో నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

విశాఖపట్నం-విజయవాడ (08567) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

హటియా-ఎర్నాకుళం (22837) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

హటియా-ఎస్ఎమ్వీ బెంగళూరు (12835) ఎక్స్‌ప్రెస్ ఈనెల 12న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేత 'చిత్తూరు'


విజేతగా నిలిచిన చిత్తూరు జట్టు సభ్యులకు ట్రోఫీ అందిజేస్తున్న డీఎస్ఈవో వాసుదేవరావు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజులు జరిగిన 68వ అంతర్ జిల్లాల అండర్-17 బాలుర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్స్‌లో చిత్తూరు జిల్లా టీమ్ విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. కృష్ణా జిల్లా టీమ్ రన్నర్‌గా నిలిచింది. 3వ స్థానంలో శ్రీకాకుళం జిల్లా టీమ్, 4వ స్థానంలో విజయనగరం జిల్లా టీమ్ నిలిచాయి. ముగింపు సభలో డీఈవో మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ ఉందని, క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. సీసీసీ చానల్ ఎండీ పంతం కొండలరావు మాట్లాడారు. డీవైఈవో ఈవీబీఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డీఐ దిలీప్‌కుమార్, బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ రాష్ట్ర పరిశీలకుడు తంబి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి స్వామి, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఏవీడీ ప్రసాదరావు, దివంగత క్రీడాకారుడు ఎంవీవీబీ నాగేశ్వరరావు సతీమణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం పాదగయలో అపచారం

- హోమ గుండంలో రశీదులు, టిక్కెట్లు పుస్తకాలు
- విచారణకు కమిటీ నియమిస్తూ ఈవో ఆదేశాలు


హోమ గుండంలో వేసిన రశీదు, టిక్కెట్ల పుస్తకాలు

పిఠాపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఆదివారం మరో అపచారం వెలుగులోకి వచ్చింది. హోమ గుండంలో హోమ ద్రవ్యాలకు బదులు సిబ్బంది రశీదు, టిక్కెట్ల పుస్తకాలు వేయడం కలకలం సృష్టించింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో విచారణకు కమిటీ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పాదగయలోని కుక్కుటేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు హోమాలు చేయించుకుంటారు. ఆదివారం ఇదే విధంగా పలువురు భక్తులకు హోమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రంగా భావించే హోమగుండంలో పూజా ద్రవ్యాలు, హోమ ద్రవ్యాలే వేయాల్సి ఉండగా దేవస్థానానికి చెందిన రశీదు పుస్తకాలు, టిక్కెట్ బుక్స్ తెచ్చి వేశారు. వీటిని హోమ గుండంలో వేసి దహనం చేస్తున్న సమయంలో కొందరు భక్తులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి వైరల్‌గా మారడంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకుంటే సోమవారం పాదగయ వద్ద ధర్నా నిర్వహిస్తామని భజరంగ దళ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హోమ గుండంలో టిక్కెట్ పుస్తకాలు వేసి దహనం చేసిన విషయంపై విచారణ జరిపేందుకు కమిటీని నియమిస్తూ పాదగయ ఈవో, సహాయ కమిషనరు కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. టిక్కెట్ పుస్తకాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి, వాటిని హోమ గుండం వద్దకు తీసుకువెళ్లి ఎవరి ఆదేశాల మేరకు దహనం చేశారు, సోషల్ మీడియాకు చేరిన విధానంపై సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి 48గంటల్లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి సూచించారు. కమిటీలో ఆలయ సూపరింటెండెంట్ వీరభద్రరావు, జూనియర్ అసిస్టెంట్లు సత్తిరాజు, ప్రసాద్‌లను సభ్యులుగా నియమించారు. వీరి నివేదిక ఆధారంగా శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఈవో స్పష్టం చేశారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కాకినాడ సిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా, కోనసీమ జిల్లాల అగ్రిగోల్డ్ బాధితుల జనరల్ బాడీ సమావేశం కాకినాడ వెంకటరత్నపురంలో ఆదివారం జరిగింది. దీనికి సంఘ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఈఎ నాయుడు, తిరుపతిరావు, చంద్రశేఖర్, ఆలపాటి శ్రీనివాస్, కె.బోడకొండ చర్చించారు. అక్టోబరు 28న కూటమి ప్రభుత్వం విజయవాడలో ఇచ్చిన హామీలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి న్యాయం చేయాలని నాయకులు కోరారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

కార్తీక వన సమారాధనలు ఐక్యతకు దోహదం

● రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్

సర్పవరం జంక్షన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆదివారం పెనుమర్తి మామిడితోటలో నిర్వహించిన కార్తీక వనసమారాధనను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కాకినాడసిటీ, ప్రత్తిపాడు ఎమ్మె ల్యేలు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథి మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివుణ్ని ఆరాధిస్తారని, కుల మతాలకు అతీతంగా ఐకమత్యంగా ఉండేందుకు కార్తీక వనసమారాధన ఎంతగానో దోహదం చేస్తుందని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఎమ్మెల్యే నానాజీ ఏర్పాటుచేసిన 4వ కార్తీక వనసమారాధనతో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత నింపి మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కార్తీకమాసంలో శివుణ్ని పూజిస్తే ప్రజలంతా ఆరోగ్యంగా, సుభిక్షంగా ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉదయం ఎమ్మెల్యే పంతం నానాజీ, అరుణ దంపతుల ఆధ్వర్యంలో శివపూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులు, మహిళలకు పలురకాల ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాణించిన విజేతలకు ఎమ్మెల్యే నానాజీ ఫ్రిజ్, వాషింగ్ మిషన్, మైక్రోవేవన్‌తో పాటూ పలు బహుమతులను అందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టీడీపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ), పెంకే శ్రీనివాసబాబా, వాసిరెడ్డి ఏసుదాసు, బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కరెడ్ల గోవిందు, శిరంగు శ్రీనివాసరావుతోపాటూ సుమారు 25వేల మంది కూటమి కార్యకర్తలు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.





మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ అరుణ దంపతులు, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే నానాజీ, వేదికపై ఉన్న ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభలు



నాయీబ్రాహ్మణ కార్తీక వనసమారాధన ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కొండబాబు

నాయీ బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం

● కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడసిటీ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని, వారిని అన్నివిధాలా ఆదుకుంటామని కాకినాడసిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంవద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్తీక వనసమారాధన ఆహ్వాన కరపత్రాన్ని కొండబాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం ఉమ్మడిజిల్లా ఛైర్మన్ సందరపల్లి గోపాలకృష్ణ, అధ్యక్షుడు దంగేటి పాపారావు మాట్లాడుతూ ఈనెల 24వతేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటలకు కాకినాడ లేడీస్ క్లబ్‌లో జరగబోయే కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సంఘసభ్యులు, మహిళలు, యువకులు, పిల్లలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వ్యవసాయశాఖ జేడీ ఇవ్వల రామకృష్ణ ఆర్థిక సహకారంతో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. నాయకులు నడింపల్లి పాపారావు, డి.ముక్తేష్, ఎంఎం గణేష్, కృష్ణ, డి.ప్రమోద్, డి.మణికంఠ, జి.శివ, వి.వెంకటేష్, డి.అమర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

● కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

తాళ్లరేవు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బీసీల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం జార్జిపేట గోపాల్ గార్డెన్‌లో శ్రీరామశెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనసమారాధన కార్యక్రమానికి మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శెట్టిబలిజలకు 10శాతం రాయితీతో లిక్కర్ లైసెన్స్‌లు ఇస్తుందని ప్రతీఒక్కరూ పారదర్శకంగా ఉపయోగించుకోవాలన్నారు. బీసీలకు రక్షణగా రక్షణ చట్టంను తీసుకువస్తుందని, బీసీల చేతివృత్తిలను అభివృద్ధి చేసేందుకు ఆదరణ పథకం అమలు చేస్తుందన్నారు. నిరుద్యోగులకు బీసీ కార్పొరేషన్‌ల ద్వారా స్వయంఉపాధిని కల్పించేందుకు రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, టీడీపీ నేతలు టేకుమూడి లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు, గంజా సూరిబాబు, రాయుడు గోవిందు, ఈశ్వరరావు, మహేష్, గెద్దాడ శ్రీనివాస్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

24న వనసమారాధనకు తరలిరండి

ఈనెల 24న అమలాపురంలో శెట్టిబలిజ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వనసమారాధన కార్యక్రమానికి శెట్టిబలిజ సోదరులంతా హాజరై విజయవంతం చేయాలని మంత్రి సుభాష్ కోరారు.

టీడీపీ నేతకు మంత్రి సుభాష్ పరామర్శ

నీలపల్లి గ్రామానికి చెందిన టీడీపీనేత పిల్లి సత్తిబాబు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టీడీపీ నేత, బీసీ సాధికార రాష్ట్ర డైరెక్టర్ సత్తిబాబును పరామర్శించారు.



జార్జీపేటలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి శుభాష్

భీమేశ్వరాలయంలో కార్తీక పూజలు

సామర్లకోట, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస మహాపర్వదినాలు ఎనిమిదో రోజు పురస్కరించుకుని సామర్లకోట కుమారరామ భీమేశ్వరాల యంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా తెల్లవారు జామున గోపూజలు ప్రారంభించారు. ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజశేఖర్‌శర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ తదితరుల వేదమంత్రోఛ్చారణల మధ్య అభిషేక, పుష్పార్చన పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచీ అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం జరిగిన లక్షపత్రి పూజలలో కాకినాడకు చెందిన పిండిప్రోలు సుబ్బారావు దంపతులు ఆశీనులయ్యారు. సాయంత్రం మారేడుదళాలతో స్వామివారికి అర్చనలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ధ్వజస్థంభం వద్ద జరిగిన ఆకాశదీప పూజలలోనూ, కార్తీకదీపారాధన సంఘ సభ్యులు చే నిర్వహించిన జ్యోతిర్లింగార్చన పూజల లోనూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా సుమారు 1,600 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. పంచారామ దర్శిని పేరిట సుమారు 39 బస్సులలో రాష్ట్ర నలుమూలల నుంచీ అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. శనివారం జనసేన జిల్లా అధ్యక్షుడు కుడా ఛైర్మన్‌గా నియమితులైన తుమ్మల బాబు జనసేన కార్యకర్తలతో కలిసి భీమేశ్వర స్వామిని దర్శించి వేదాశీర్వచనంతో ప్రసాదాలు స్వీకరించారు.



భీమేశ్వరస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం, గోపూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కుడాతో జిల్లా అభివృద్ధికి నిధులు సమీకరిస్తా: తుమ్మల బాబు

రాష్ట్రంలో ఎంతో పేర్గాంచిన కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా తన నియామకానికి కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలను జనసేన జిల్లా అధ్యక్షులు, కుడా ఛైర్మన్‌గా నియమితులైన తుమ్మలరామస్వామి (బాబు) వెల్లడించారు. ఆదివారం మంగళగిరిలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం రోడ్డు మార్గాన సామర్లకోట భీమేశ్వరాలయానికి తుమ్మల బాబు వందలాది జనసేన కార్యకర్తలతో కలిసి చేరుకున్నారు.



పెద్దాపురంలో తుమ్మల బాబుకు గజమాలతో ఘనస్వాగతం పలుకుతున్న జనసైనికులు

సామర్లకోటలో మహాన్నదానం

సామర్లకోట అయోధ్య రామపురం కనకదుర్గమ్మ ఆలయంవద్ద ఆదివారం మహాన్నదానం నిర్వహించారు. దసరా నవరాత్రిఉత్సవాలు ముగింపు పురష్కరించుకుని ఆలయకమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో ఈ మహాన్నదానం ఏర్పాటు చేశారు. ముందుగా కనకదుర్గమ్మ అమ్మవారికి కమిటీ ప్రతినిధి పైణ్ణి సత్యరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహాన్నదానంలో సుమారు 5వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

తుమ్మల బాబుకు ఘన స్వాగతం

పెద్దాపురం, నవంబరు 10 : జనసేన కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు)కు జనసైనికులు పట్టణంలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్‌గా ఆయనను ప్రకటించిన తరువాత అమరావతి నుంచి ఆయన పెద్దాపురం పట్టణానికి ఆదివారం చేరుకోవడంతో స్థానిక గుర్రాల జంక్షన్‌వద్ద జనసైనికులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయాల్లో పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

పాదగయలో నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

పిఠాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఉన్న కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి దాత లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. పెద్దాపురం పట్టణానికి చెందిన అరవపల్లి అంజనేయ గుప్తా,సుధాగుప్తలు ఈ విరాళం మొత్తాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్‌కు ఆదివారం అందజేశారు. శివకిషోర్, శ్రీలక్ష్మిస్ఫూర్తి పేరుపై ప్రతిఏటా డిసెంబరు 21న అన్నదానం నిర్వహించాలని సూచించారు. దాతలను, కుటుంబ సభ్యులను ఈవో ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు.



పిఠాపురం పాదగయ క్షేత్రంలో నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేస్తున్న పెద్దాపురానికి చెందిన భక్తుడు

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు

● మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు

పిఠాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన వ్యక్తిపై పిఠాపురం పట్టణ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పిఠాపురం పట్టణం డ్రైవర్స్‌కాలనీకి చెందిన పెనుమళ్ల అన్నపూర్ణకు సామర్లకోటకు చెందిన గునపాటి రాజేష్‌తో 2014లో వివాహమైంది. వీరిద్దరు 2019లో పెద్దల సమక్షంలో విడిపోయారు. తల్లిదండ్రులవద్ద ఇద్దరు పిల్లలతో ఉంటున్న తనను నెల్లిపూడి మహేష్ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని అన్నపూర్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. దీంతో మూడేళ్లుగా అతనితో కలిసి ఉంటున్నానని, ఇప్పుడు తనకు తన తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, తన జోలికి రావద్దని హెచ్చరించాడని తెలిపారు. తన నెంబరు బ్లాక్ చేశాడన్నారు. అతని మేనమామ వచ్చి అతనిని వదిలివేయాలని, రూ.3లక్షలు ఇస్తామని చెప్పారని తెలిపారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించడమేగాక తనవద్ద రూ.1.50లక్షలు నగదు, బంగారు చైన్ తీసుకున్న మహే ష్, అతని మేనమామపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పిఠాపురంలో ఉచిత వైద్య శిబిరం

పిఠాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని సీతయ్యగారితోటలోని కార్తికేయ హాస్పటల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్, జనరల్ మెడిసన్, న్యూరాలజీ, ఈఎన్‌టీ తదితర విభాగాల వైద్యనిపుణుల ఆధ్వర్యంలో సమారు 800మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎముకల సాంద్రత పరీక్షను ఉచితంగా చేశారు. ఆసుపత్రి అధినేత డాక్టర్ మొగలి కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వివిధ విభాగాల వైద్యులు డాక్టర్ కె.గోవిందబాబు, డాక్టర్ అడబాల గోపాలకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాసమస్యలపై పోరుబాట



ప్రజాపోరు పోస్టరు ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

తాళ్లరేవు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి):ప్రజాసమస్యలపై సీపీఎం పార్టీ చేపడుతున్న ప్రజాపోరు కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు ఆదివారం పిలుపు నిచ్చారు. పోరుబాట పోస్టర్‌ను సీపీఎం నేతలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు సీపీఎం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహితీవేత్త సూర్యారావుకు సత్కారం

పోర్టుసిటీ(కాకినాడ), నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన గోదావరి కవనోత్సవంలో పాల్గొన్న సాహితీవేత్త తురగా సూర్యారావును సత్కరించారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో శ్రీశ్రీ కళావేదికపై జరిగిన కార్యక్రమంలో సూర్యారావు మన ఓటు-మన విధి కవితా సంపుటిని చదివి వినిపించారు. శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమాదేవి, నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటల నుంచి డయల్ యువర్ కమిషనర్ తదుపరి 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

కొండెవరం ఐవోసీ ఆయిల్ బంక్‌పై విజిలెన్స్ దాడులు

కొత్తపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కొండెవరం ఇండియన్ ఆయిల్ బంక్ (ఐవోసీ)పై విజిలెన్స్, సివిల్ సప్లయి శాఖల సంయుక్తాధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఇక్కడ పెట్రోల్ బంక్ నిర్వహణ, కొలతలు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. బంక్ ఆవరణలో పార్క్‌చేసిన టాం కర్లో సుమారు 700 లీటర్ల పెట్రోల్‌కు ఎటువంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసినట్టు ఏఎస్‌వో ప్రసన్నలక్ష్మీదేవి చెప్పారు. 700 లీటర్ల ట్యాంక్‌తో అమీనబాద్ ఉన్న ఐవోసీ బంక్‌కు తరలించామన్నారు. విజిలెన్స్ సీఐ వెంకట్రాజు, ఎంఎస్‌వో మమత పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడి

కొత్తపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కొమరగిరి గ్రామంలో నిర్వహిస్తున్న కోడి పందేలపై కొత్తపల్లి పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందేలు ఆడుతున్న పలువురు పరారవ్వగా 5 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చోరీకిగురైన మోటార్ సైకిళ్లు స్వాధీనం

గొల్లప్రోలురూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో చోరీకి గురయిన మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ చోరీ చేసిన మోటార్‌సైకిళ్లను తెచ్చి గొల్లప్రోలు మండలం వన్నెపూడి పరిసర గ్రామాల్లో విక్రయించారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న జంగారెడ్డిగూడెం పోలీసులు వన్నెపూడి వచ్చారు. గొల్లప్రోలు పోలీసుల సహకారంతో 20 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నలుగురు వ్యక్తులను జంగారెడ్డిగూడెం పోలీసులు విచారణ నిమిత్తం రావాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు.

రూ.6000 విలువైన అక్రమ మద్యం పట్టివేత

కాకినాడ రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం పగడాలపేట జంక్షన్ వద్ద రూ.6000 విలువైన 20 అక్రమ మద్యం సీసాలను పగడాలపేటకు చెందిన దండుప్రోలు వీరబాబు యానాం నుంచి రవాణా చేస్తూ పట్టుబడినట్లు కాకినాడ సౌత్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ టి.నిరంజన్‌రావు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కేవీ స్వామి సిబ్బందితో కలిసి పగడాలపేట జంక్షన్ వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సీజ్‌చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదుచేసి ఎక్సైజ్‌స్టేషన్‌లో పెట్టామన్నారు.

ఆకట్టుకున్న గౌరీదేవి సంబరాలు

గండేపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో మల్లేపల్లి పాతూరుకాలనీలో గత వారం రోజులుగా జరుగుతున్న గౌరీశంకర 66వ మహోత్సవాలు చివరిరోజు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. బాణాసంచా కాల్పులు, బాజాభజంత్రీలు, కోలాట నృత్యాల నడుమ వైభవంగా చేశారు.



గొల్లప్రోలులో కలుసుకున్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1964-65 టెన్త్‌బ్యాచ్ విద్యార్థులు

ఏడున్నర పదుల వయస్సులో నూతనోత్తేజం

● గొల్లప్రోలులో కలుసుకున్న 1964-65 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

గొల్లప్రోలు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): వారంతా కలిసి చదువుకున్నారు. ఆరు దశాబ్దాలు గడిచాయి. నేటికి ఏడాది ఒకసారి కలుసుకుంటారు. ఏడున్నర పదుల వయస్సులో ఉన్నా వారంతా ఆ సమయంలో యువకులైపోతారు. ఉత్సాహం ఉరకలు వేస్తుంది. చదువుకునే రోజులు గుర్తుకు తెచ్చుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆనందంగా గడిపి ఆ మధురక్షణాలు గుర్తుంచుకుని మరలా వచ్చే ఏడాది కలుసుకునే వరకూ నెమరవేసుకుంటూ కాలం గడుపుతారు. గొల్లప్రోలు పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1964-65వ సంవత్సరంలో 70మంది విద్యార్థులు కలిసి చదువుకున్నారు. వీరంతా కొంతకాలంగా ప్రతిఏటా కలుస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆదివారం పట్టణంలోని మలిరెడ్డి వెంకట్రాజు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కలిశారు. ఇందులో సగం మంది ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. మిగిలిన వారు మాత్రం కలిశారు. ఉదయం కలవగానే వీరిలో నూతనోత్తేజం ఏర్పడింది. తమతో కలిసి చదువుకున్న వారిని చూసి అరవై ఏళ్ల నాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకు తెచ్చుకున్నారు. అందరూ కలిసి భోజనం చేసి సాయంత్రం సరదాగా గడిపి భారమెక్కిన హృదయాలతో వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఏడాది కొశిరెడ్డి త్రిమూర్తులు మాస్టారు తన సహచరులకు ఆతిథ్యం ఇచ్చారు.

గుర్తుకొస్తున్నాయి..జ్ఞాపకాలు

పిఠాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) కలిసి చదువుకున్న వారంతా మరలా నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్నారు. తరగతి గదుల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సరదాగా గడిపారు. పిఠాపురంలోని పాత బస్టాండు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 1992-93లో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు పట్టణంలోని విరవాడ రోడ్డులో గల మామిడితోటలో ఆదివారం కలుసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వృతి, వ్యాపారాల రీత్యా స్థిరపడ్డ వీరంతా ఒకేచోట కలవడంతో చదువుకునే రోజుల్లో తమ మధ్య పోటీలు, అల్లరి పనులు, ఉపాధ్యాయుల మందలింపులు ఇలా అన్ని విషయాలు గుర్తుకు తెచ్చుకుని సరదాగా గడిపారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపిన వీరంతా ఇకపై ప్రతిఏటా తప్పనిసరిగా కలుసుకోవాలని తీర్మానించుకుని పరస్పరం వీడ్కోలు చెప్పుకున్నారు.



పిఠాపురంలో కలుసుకున్న 1992-93 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు, గురువులను సత్కరిస్తున్న దృశ్యం

1800లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దశంకర్లపూడి స్థానిక ఎక్సైజ్ సిబ్బంది నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించి 1800లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. స్థానిక ఎక్సైజ్ సీఐ పి.శివప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెదశంకర్లపూడిలో నాటుసారా తయారీ, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



డిమాండ్ చేస్తున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

'ఉద్యోగాల నియామక చట్టాన్ని తక్షణం ప్రకటించాలి'

దేవీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ (టీఏసీ) తక్షణం స్పందించి పార్లమెంట్‌లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టాన్ని ప్రకటించాలని తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తవీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ జీవో నెం.3 పునరుద్ధరించి వంద శాతం ఉద్యోగాలను ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీచేస్తామన్న ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. నేటికీ మారుమూల ప్రాంతాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు న్నాయన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో టీచర్ ట్రైనింగ్ పొందిన అనేక మంది ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన చెందారు. తక్షణం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యలగాడ నాగేశ్వరరావు, కారం రామన్నదొర, బొరగ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



చింతూరులో నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

15న తులసిపాకలలో కోయ పూర్భమ్ సదస్సు

చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తులసిపాకలలో ఈ నెల 15న కోయ పూర్భమ్ (ఆదివాసీ పురాతన సంస్కృతి) సదస్సు నిర్వహించనున్నట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం చింతూరులో సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీలు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. మన్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నూరు శాతం ఆదివాసీ యువతకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు రూపొందించాలన్నారు. మత పెద్దలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం ఆదివాసీ కుల పెద్దలకు కూడా వర్తించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పూనెం చిన్నవీరభద్రం, శీలం కృష్ణ, పులి వీరయ్య, రవ్వ ప్రసాద్, గొంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు రాజారావు

'పల్లెల్లో బీజేపీని బలోపేతం చేయాలి'

చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్నికల నిర్వహకుడు మట్టా గంగయ్య, జిల్లా అధ్యక్షుడు పొంగి రాజారావు పేర్కొన్నారు. ఆదివారం చింతూరులో చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలోనూ బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. తర్వాత ఆయా గ్రామాల సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మన్యంలో బీజేపీ సత్తా చాటుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పాయం వెంకయ్య, డీవీఎస్ రమణారెడ్డి, నోముల రామారావు, శాంతకుమారి, బొజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి జోలికెళ్లొద్దు: ఎస్ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజలు గంజాయి సాగు, రవాణా చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు సూచించారు. ఆదివారం మండలంలోని వెలగలపాలెంలో ఆయన ప్రజలతో సమావేశమయ్యారు. వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చడం నేరమన్నారు.

అరుదైన సద్యోజాత శివాలయం

● విశిష్టమైన అర్ధనారీశ్వర శివలింగం

● భక్తులను అనుగ్రహిస్తున్న రాజరాజేశ్వరి సహిత రామలింగేశ్వరుడు



పశ్చిమాభిముఖంగా ఉన్న శివాలయం, అరుదైన అర్ధనారీశ్వర శివలింగం

తొండంగి, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): దర్శన మాత్రం చేతనే తక్షణ ఫలితాన్ని అనుగ్రహించే అరుదైన సద్యోజాత శివాలయం మండల కేంద్రమైన తొండంగిలో రాజరాజేశ్వరి సహిత రామలింగేశ్వరుని నిలయంగా కొలువై ఉంది. అన్ని శివాలయాలకంటే అత్యంత విశిష్టమైన శివాలయం. పశ్చిమాభిముఖ శివాలయమని శైవాగమం పేర్కొంది. ఇటువంటి ఆలయాన్ని సందర్శిస్తే మరుక్షణం ఉత్తమ ఫలితాన్ని అందిస్తోందని ఎక్కడైనా తారసపడితే తప్పక దర్శించి స్వామి అనుగ్రహం పొందాలని సూచించింది. తొండంగిలో ఉన్న రామలింగేశ్వరుడు పశ్చిమాభిముఖుడై, సద్యోజాత ముఖంతో భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఈ ఆలయం అనేక విశిష్టతలకు నెలవై ఉంది. స్వామి లింగం అర్ధనారీశ్వర తత్వానికి ప్రతీకగా నిలిచింది. శివలింగం సగభాగం గౌరవర్ణంతో అమ్మవారికి ప్రతీకగా నిలుస్తోంది. ఆలయానికి పశ్చిమాన స్వామికి నిలయంగా చెప్పే రుద్రభూ మి ఉంది, అమ్మవారు రాజరాజేశ్వరిగా ఉన్నారు. ఉత్తరాన కోనేరు ఉంది. ఆలయ ప్రాంగణంలో సీతారాములు, చండీశ్వరుడు, వినాయకుడు, కాలభైరవుడు, అష్టలక్ష్ములు నవగ్రహాలు పరివార దేవతలుగా కొలువై ఉన్నారు. చరిత్రకందని చరిత్రగల స్వామి ఆలయాన్ని బ్రిటీష్ కాలంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసి స్వామి అనుగ్రం చేత పదోన్నతి పొందిన డబ్బీరు వెంకట రమణయ్యపంతులు జీర్ణోద్ధరణ చేసినట్లు చెబుతారు. అనంతరం 2004లో గ్రామస్తులు మరోమారు ఆలయ జీర్ణోద్ధరణ జరిపారు. ప్రస్తుతం అన్నవర ఆలయ పాలనలో ఉంది. అనేక విశిష్టతలు గల ఆలయానికి కార్తీక మాసంలో అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకుంటారు. ఈనెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరపనున్నట్లు ఆలయ అర్చకుడు ఫణి శర్మ తెలిపారు.

ఆదివాసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

రౌతులపూడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగింది. జాతీయ అధ్యక్షుడిగా దేవరకొండ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడిగా గంటిమల్ల సత్తిబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా యామల పల్లి రాజులు, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా వంతు బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా మురిపిండి లోవబాబు, రౌతులపూడి మండలం అధ్యక్షుడిగా చెన్నాడ చిన సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిగా గంటిమళ్ల రమణ, మండల అడ్వైజర్‌గా గంటిమళ్ల తలుపులు తుని మండల అడ్వైజర్‌గా అయితే రామకృష్ణ, కోట నందూరు మండలఅడ్వైజర్‌గా చెన్నాడ అప్పారావు ఎన్నికయ్యారు.

వన సమారాధనలు ఐకమత్యానికి ప్రతీక

ప్రత్తిపాడు, నవంబరు10(ఆంధ్రజ్యోతి): కార్తీక వన సమారాధన వేడుకలు ఐకమత్యానికి ప్రతీక అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చెప్పారు. స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు అనంతపల్లి శ్రీను ప్రాంగణంలో ఆదివారం వన సమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి కార్తీకమాసం విశిష్టత, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వర్తక సంఘ ప్రతినిధులు అనంతపల్లి శ్రీను, పోలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి అభినందించారు. టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, కరపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.20వేల సాయం

ప్రత్తిపాడు, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన ప్రమాద బాధిత కుటుంబానికి మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణంరాజు ఆదివారం రూ.20వేలు సహాయం అందించారు. మండలంలోని పెద్దిపాలెంనికి చెందిన విత్తనాల ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తూ జరిగిన బాణాసంచా ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతనికి రూ.20వేలు సహాయం అందించి చేయూతనందించారు.

విమానాశ్రయ ప్రతిపాదనను ఐక్యంగా ఎదుర్కోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

తొండంగి, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): బెండపూడి వద్ద ఏర్పాటు చేయనున్న విమానాశ్రయ ప్రతిపాదన విరమించేంత వరకూఐక్యంగా పోరాడాలని రైతులంతా తీర్మానించారు. ఆదివారం బెండపూడి ఉన్నత పాఠశాలలో బెండపూడి, పీఈ చిన్నయ్యపాలెం, అన్నవరం రైతులు సమావేశయ్యారు. పచ్చని పొలాలను తీసేసుకుంటే తామంతా అనాథలుగా మిగలాల్సి వస్తోందని ప్రభుత్వం పేద రైతుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రతిపాదన విరమించాలన్నారు. ఎస్ఈజడ్ కోసం వేలాది ఎకరాల భూములు సేకరించారని అక్కడ ఏర్పాటుచేస్తే ఎవరికీ నష్టం ఉండదన్నారు. ఇప్పటికే అనేక పథకాల కోసం భూములు ఇచ్చి నష్టపోయామని మిగిలిన కొంత భూమిని లాక్కుంటే తమ గతి ఏమికావాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.కొంగర విశాలాక్షి, మద్దుకూరి సుబ్బయ్యచౌదరి, పాలచర్ల సుబ్బారావు, మోగంటి సూర్యనారాయణ, ఆనంద్ ఉన్నారు.

లోవ టోల్‌గేటు వద్ద అధిక వసూళ్లపై వివాదం

● కట్టడిచేయాలంటున్న ఆటో ప్రతినిధులు

తునిరూరల్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానం దిగువన గల టోల్‌గేట్‌లో అధిక వసూళ్లపై ఆదివారం వివాదం చెలరేగింది. యలమంచిలికి చెందిన ఆటో అసోసియేషన్ సభ్యుల బృందం లోవకు తరలిరాగా వీరివద్ద టోల్‌గేట్ నిర్వాహకులు టాటా మేజిక్ వాహనాలకు రూ.50లు వసూలు చేయాల్సి ఉండగా రూ.75లు వసూళ్లకు పాల్పడ్డారు. అధిక వసూళ్లపై డ్రైవర్లకు, టోల్‌గేట్ నిర్వాహకుల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో టోల్‌గేట్ వద్దకు మీడియా చేరుకోవడంతో టోల్‌గేట్ నిర్వాహకులు వెనక్కి తగ్గి అధిక వసూళ్లకు పాల్పడిన మొత్తాన్ని వెనక్కి ఇచ్చారు. దీంతో వివాదం సద్దుమణిగింది. దీంతో టాటా ఏసీ అసోసియేషన్ సభ్యులు గత కొద్దికాలంగా టోల్‌గేట్‌లో అధిక వసూళ్లకు పాల్పడుతున్న సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలేదని ఫలితంగా ఈ దందా కొనసాగుతూనేఉందని తెలిపారు. ఆటో యూనియన్ అసోసియేషన్ తరుపున దేవదాయశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

జగ్గంపేట, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): రంగల్లినగర్‌లోని గత గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి రోడ్డున పడింది. ఆ కుటుంబాన్ని జగ్గంపేట పురాణపండ సత్యనారాయణమూర్తి, హరి కుసుమాంబ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు, 25కేజీల బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సర్వంకోల్పోయిన అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ముందుకు వచ్చి ఆదుకున్న ట్రస్ట్ వ్యవస్థాపకులను కృతజ్ఞతలు తెలిపారు.



చింతూరు, రాజవొమ్మంగిల్లో అటవీ అమరవీరులకు నివాళులర్పిస్తున్న అటవీ ఉద్యోగులు

అటవీ అమరవీరులకు నివాళి

చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అటవీ అమర వీరులకు చింతూరులో ఆ శాఖ ఉద్యోగులు ఆదివారం నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డీఎఫ్‌వో బబిత మాట్లాడుతూ విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకుంటూనే అడవికి రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి అజాద్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాజవొమ్మంగి అటవీ శాఖ కార్యాలయం వద్ద ఆదివారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అధికారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అల్లూరి జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. రాజవొమ్మంగి రేంజ్ అధికారిణి ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆదిత్య ప్రిన్సిపాల్ ఎంపిక



డాక్టర్ ఆదిరెడ్డి రమేష్

గండేపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్‌చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా తమ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో బీటెక్, ఎంటెక్‌చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ చేసిన ఈయన వివిధ హోదాల్లో విశేష సేవలందిస్తూ నేడు ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికవడంతో ఆయన్ను ఆదిత్య అధినేత డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎంబీ శ్రీనివాసరావు, డీన్‌లు, విభాగాధిపతులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

అదృశ్యమైన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత

కిర్లంపూడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన బాలికను గంటల వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు ప్రజలతో శభాష్ అనిపించుకున్నారు. కిర్లంపూడికి చెందిన కాటంశెట్టి రాంబాబు తన తల్లి, కొడుకుతో కలిసి ఈనెల 9న ఉదయం రాచపల్లి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం వచ్చి చూడగా ఇంట్లో ఉండాల్సిన రాంబాబు కుమార్తె దుర్గాదేవి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి చూశారు. ఆచూకీ లభించకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు. వెంటనే జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ ఉత్తర్వులతో కిర్లంపూడి హెడ్ కానిస్టేబుల్ ఎస్.వెంకటరమణ, సిబ్బంది గాలించగా కిర్లంపూడిలోనే ఆ బాలిక దొరికింది. ఈ విషయాన్ని కాటంశెట్టి రాంబాబుకు తెలిపి ఆ బాలికను అప్పగించారు.

లోవలో భక్తుల కోలాహలం



తలుపులమ్మ అమ్మవారు

తుని రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): లోవ దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. క్యూ లైన్‌లో బారులు తీరినభక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో విశ్వనాథరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం ఒక్కరోజే ఆలయానికి తరలివచ్చిన భక్తుల నుంచి రూ.1.27లక్షల ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తులు

కన్నుల పండువగా గౌరీదేవి సంబరాలు



గౌరీశంకరులు

గండేపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో మల్లేపల్లి పాతూరుకాలనీలో గత వారం రోజులుగా జరుగుతున్న గౌరీశంకర 66వ మహోత్సవాలు చివరిరోజు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. బాణాసంచా కాల్పులు, బాజాభజంత్రీలు, కోలాట నృత్యాల నడుమ వైభవంగా చేశారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి గౌరీశంకరులను దర్శించుకున్నారు. సంతాన గౌరీగా పేరున్న గౌరీదేవిని దర్శించుకుని పూజలు చేశారు.

శ్రమదానంతో గుంతలు పూడ్చివేత

చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడూరు నుంచి కొత్తపల్లి వరకు రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారు. దీంతో గూడూరు ఎంపీటీసీ సున్నం గౌరమ్మ, సర్పంచ్ మడివి బుజ్జి నేతృత్వంలో గ్రామస్తులు ఆదివారం శ్రమదానం చేశారు. వారంతా కలిసి రహదారిపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు. కార్యక్రమంలో సోడె రామయ్య, ఎర్రబొజ్జి, జోగయ్య, రామయ్య, కామేశ్వరరావు, ముత్తయ్య, రాము, వెంకయ్య, రాజయ్య పాల్గొన్నారు.



గూడూరు-కొత్తపల్లి మధ్య రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చుతున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు

పర్యాటకుల పట్ల జాగ్రత్త వహించాలి: ఎస్ఐ

దేవీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పాపికొండలు విహారయాత్రకు పర్యాటకులను తీసుకువెళ్లే బోట్ల యజమానులు, సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ సూచించారు. ఆదివారం పాపికొండలు వెళ్లిన బోట్లను ఆయన పరిశీలించి రికార్డులను తనిఖీలు చేశారు. సేఫ్టీ జాకెట్ వేసుకుని జాగ్రత్తగా ఉంటూ గోదావరి అందాలను తిలకించాలని పర్యాటకులకు సూచించారు.

టీడీపీ సభ్యత్వాల నమోదు



దేవీపట్నం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుకూరు పంచాయతీ ఎం.రావిలంకలో ఆదివారం టీడీపీ సభ్యత్వాల నమోదు నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి శివరామకృష్ణ, కీర్తి గంగాధర్ మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీల్లో టీడీపీ సభ్యత్వాల ప్రక్రియ చేపట్టామన్నారు. నాయకులు, కార్యకర్తలు సభ్యత్వం తీసుకోవాలన్నారు.

సైబర్ మోసాల నివారణపై అవగాహన

దేవీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుకూరుపేటలో ఆదివారం దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ సదస్సు నిర్వహించాయి. గంజాయి, బెల్టు షాపు, విద్యుత్ వైర్లు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు.